Regd. No. H/NL 18

ఏడుప్రతి 50 పైసలు

శుక్రవారం 29-7-1977

రమేష్ బుక్
సెంటరు
కో-ఆపరేటివ్ బ్యాంక్ ఎదురుగా
16/118 ట్రంకురోడ్డు - నెల్లూరు

ఇచ్చట కాలేజి, హైస్కూలు
టెక్స్టుబుక్స్, గైడ్సు
అమ్మబడును.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 49 | సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 29

టెలివిజను
ధరలలో ఊహించలేని
గొప్ప తగ్గింపు
ఇప్పుడు ఇన్‌స్టాల్‌మెంట్లలో కూడా
దొరుకుచున్నది
సంప్రదించండి : ఫోన్ : 935
ఎ. బి. టెలివిజన్
A-9. అరవిందోనగర్,
నెల్లూరు.

# ఎన్నికలు ఉండకపోవచ్చుకాని, సెప్టంబరులో రాష్ట్రపతి పాలన?

నెల్లూరి దట్టమైన మబ్బులు ముసురుకొస్తున్నాయి. ఉరుములతో మెరుపులతో వర్షిస్తామని బెదిరిస్తున్నాయి. కాని చాలా ప్రాంతాలలో చెదురుమదురుగా వానలు తప్ప మరే మీ కనపడడంలేదు. గాలిమాత్రం స్తంభించిపోయి ఉక్కిరిబిక్కిరి చేస్తున్నది; వేసవి కమ్యూనిస్టు మార్క్సిస్టు సభ్యుడు శ్రీ ఓంకార్ లోనే సీమటపాకాయ దురుకుతనం కవ వడుతుంది. ఏమైనా బడ్జెటు సమావేశాలు చివరికివచ్చాయి. రాష్ట్రపతి ఎన్నిక వుంటే పోలింగు అయ్యేవరకు సమావేశాలు జరపాల్సిన అవసరం ఉండేది. కాని అది

**మా రాజకీయ విలేఖరి**

కాలమేనయం అనిపిస్తాంది. అయినా గోదావరికి వరదలు వస్తూనే ఉన్నాయి.

బయట నైసర్గిక ప్రకృతి ఎట్లావుందో దేశంలో సర్వసామాన్యంగానూ, ప్రత్యేకంగా రాష్ట్రంలోనూ రాజకీయ వాతావరణంకూడా అట్లాగే ఉంది అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయి. కృత్రిమమైన స్తబ్ధతలో సమావేశాలు జరుగుతున్నాయి. ప్రతిపక్షంలో తీవ్రత లేదు. పాలకపక్షం ఇంతవరకు అనుసరించిన విధానాలను మించిపోయే ఛాపల్యం వ్యక్తపరచలేదు. అంతా ఒక రాజకీయ నీరస స్థితిలో కనపడుతున్నారు. ఒక్క జర్పాడు లేదుకదా! అందుకే బడ్జెటు ప్యాసుకాగానే ఎవరింటికి వారు పోవచ్చు.

ఎవరింటికి వారు పోవడంతోకథకంచికి పోతుందా? తెలియు. ఇదే ఈ శాసనసభకు చివరి సమావేశం అవుతుందా? తెలియదు. కాని కథ కంచికి పోవాలని, ఈ సమావేశంతో శెల్లా పోవాలని కోరుకొనేవాళ్ళున్నారు. జరుగుతుందనే శుభవార్తచెప్పాలని తహతహలాడుతున్నజనతానాయకుడు తెన్నేటి విశ్వనాథంవంటివారూ వున్నారు.

కేంద్రమంత్రులతోనూ, జనతా నాయకులతోనూ చర్చలు జరిపివచ్చిన తెన్నేటి రాజధానికి తిరిగిరాగానే యీ శుభవార్త మానం విలేఖరులకు చెప్పేశారు. సెప్టెంబరులో ఎన్నికలు జరుగుతాయని ఆయన జోస్యం చెప్పారు. విష్ణువు రాముడుగా అవతారమెత్తుతాడని తెలిసిన నారదుడు దేవరహస్యాన్ని దాచుకోలేక కడుపుబ్బిపోతుంటే వాల్మీకి ఉన్నవున్నట్లు ఊరికెట్టు అందరికంటే ముందుగా తెన్నేటి యీ ప్రకటన చేసేశాడు.

జనతా ప్రభుత్వం వచ్చాక అందరికీ సర్వాంగాలయిన స్వాతంత్ర్యాలు వచ్చాయి కదా! అందుచేత శ్రీ తెన్నేటి తన స్వాతంత్ర్యాన్ని ఉపయోగించుకొని ఎన్నికలు వ్యక్తపరిచారు. ఆగస్టులో సుప్రీంకోర్టు 42 వ రాజ్యాంగ సవరణ బిల్లుపై జడ్జిమెంటు చెప్పడంతో శాసనసభ జీవితాన్ని ఆరుసంవత్సరాలనుండి ఐదుసంవత్సరాలకు తగ్గించడం జరుగుతుందనీ; అందుచేత సెప్టెంబరులో ఎన్నికలు జరుగుతాయని ఆయనవాదం. ప్రాక్టీసు చేయని వకీలుగా ఆయనకు కాబోయే సుప్రీంకోర్టు జడ్జిమెంటును ఊహించేహక్కు వుండవచ్చును గాని ఇది కేంద్ర జనతా నాయకులపై అభాండం వేయడానికి అవకాశం కల్పిస్తుందనేది ఆయనకు తోచివుండకపోవచ్చు.

ఎందుకంటే జస్టిస్ మాథూర్ కథ అదేకదా! మాజీప్రధాని ఇందిరకు అనుకూలంగా జడ్జిమెంటుచెప్పితే సుప్రీంకోర్టు జడ్జి కాగలవని సూచనప్రాయంగా జస్టిస్ సిన్హాకు చెప్పడనే మాథూర్‌పై ఆరోపణ. అన్నీ తెలిసిన తెన్నేటి ఇట్లా ఎందుకు చెప్పారు? దానికి తెన్నేటి సమాధానం చెప్పాల్సిందే.

కాని జస్టిస్ మాథూర్ కథను బహిరంగానికి తీసుకొనిరావడానికి కారకులైన జర్నలిస్టు కుల్దీప్ నయ్యార్ ఇటీవలే రాజధాని వచ్చారు. విలేఖరులవారితో బాల క్రీడంగా మాట్లాడుతూ జనతా ప్రచారకుడుగా ప్రభుత్వం సాధించిన విషయాలు విఫలమైన కారణాలు వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో పోలీసులు-నక్సలైట్ల సంఘర్షణలపై విచారణ జరిపే భార్గవకమిషను ప్రసక్తి వచ్చింది.

కమిషను విచారణకు అనువైన వాతావరణంకోసం కావల్సిన చర్యలు కేంద్రప్రభుత్వం తీసుకోవచ్చునని నయ్యార్ యీ సందర్భంలో చెప్పారు. కేంద్రప్రభుత్వంలో ఆయన ఉద్యోగస్థానంలోవున్న చిహ్నాలు కనపడుతున్నాయి. అందుకనే ఆయన వ్యాఖ్యానానికి, ప్రకటనకు విలువ యివ్వాలి.

అందుకని బలహీనమైన జనతాపార్టీ, వెంగళరావు నాయకత్వాన బలమైన పాలకవర్గంవున్న ఆంధ్రప్రదేశ్‌కు యీ వ్యాఖ్య ఎట్లావర్తిస్తుంది? కర్నాటకలోవలె గృహచ్ఛిద్రాలైనాలేవే. జనతాపార్టీ వెంగళరావు మంత్రివర్గంపై చేసిన ఆరోపణలు కాగితంపైనే ఉన్నాయి. విచారణకు ఒక కమిషను నియామకానికి అవకాశం కల్పించాయి.

కార్యంచే కమిషను అధారంగా పోలీసులు-నక్సలైట్ల సంఘర్షణల విచారణకు అనువైన వాతావరణం కల్పించడానికి వెంగళరావు ప్రభుత్వాన్ని కేంద్రం తొలగిస్తుందా? మరి సంజీవరెడ్డి తెలుగువాడే కదా! అయినా నరసింహారావు మంత్రివర్గాన్ని రద్దుచేసి రాష్ట్రపతిపాలన విధించింది ఇంకో తెలుగురాష్ట్రపతి గిరికాదా? అందుచేత కుల్దీప్‌నయ్యార్ ప్రకటించిన "స్కూప్" నిజం అవుతుందా అనేది చర్చనీయాంశం.

—తరువ 7వ పేజీలో

## నారపరెడ్డికి పదవి?

మంత్రివర్గం వుంటుందా ఊడుతుందా అనేది ఒక ఊహాగానమైతే, మంత్రివర్గ విస్తరణనుగూర్చి మరొక గానం!

రొండా నారపరెడ్డిగారు కౌన్సిల్‌కు ఎన్నికకావడం పూర్తి జరగలేదని, ఆయన మంత్రివర్గంలోకి తీసుకోబడవచ్చునని ఒకమాట. మంత్రివర్గంలో మార్పులు కాకుండా నారపరెడ్డిని పిసిసి అధ్యక్షుణ్ణి చేయాలనేది మరో ఆలోచనంటారు. మొదటిది బ్రహ్మానందరెడ్డిగారి అభీష్టమని, రెండవది వెంగళరావుగారి ప్రతిపాదనని అంటారు. నారపరెడ్డికి మంత్రిత్వం యిచ్చేట్లుంటే, విజయభాస్కరరెడ్డిని పిసిసి ప్రెసిడెంటు చేస్తారనేది మరొక ఊహాగానం. అసలుకు ఏమి జరుగుతుందో మరి!

శ్రీ వెంకటేశ్వర
ఎంటర్ ప్రైజెస్

స్టాకిస్టు: స్టీల్ ఆల్మైరాస్ & సోఫా-కమ్-బెడ్స్
నెం. 8 వెగళరావు బిల్డింగ్స్,
ట్రంకురోడ్డు—నెల్లూరు 1.

అనతికాలంలోనే అందరి అదరాభిమానాలు పొందిన మా షాపు సూపర్ మార్కెట్ సమీపంనుండి పై అడ్రసుకు మార్చబడినది. మా ఖాతాదారులందరు గమనించ ప్రార్థన.

మీకు కావలసిన అన్ని స్టీలు బీరువాలు, సోఫా-కమ్-బెడ్స్, డ్రెస్సింగ్ టేబిల్, డైనింగ్‌సెట్, ఫ్యాన్లు, సైకిళ్ళు, కుర్చీలు మొదలైన వన్నియు సులభ వాయిదా పద్ధతులపై మరియు రొఖమునకు లభించును. విచ్చేయండి.

K. H. భాషా,
మేనేజింగ్ పార్టనర్.

క్రొ వ గ్రూపు ప్రారంభించబడినది. వెంటనే సభ్యులుగా చేరండి.

ఆటోమొబైల్ ప్రాడెక్ట్సు ఆఫ్ ఇండియా
లిమిటెడ్ — బొంబాయి
వారి
క్రొత్త "లాంబి" 150 C. C.
స్కూటరును
క్రొత్తరంగులలో
మీకు
1-8-1977 తేది నుండి
అందించగలమని తెలుపుటకు సంతోషించుచున్నాము.

కొన్ని ప్రత్యేకతలు

- అన్నితరగతుల స్త్రీ పురుషులు సునాయాసంగా ఆపరేట్ చేయుచు ప్రయాణము సాఫీగా జరుగుటకు ఇంజను మధ్యలోఅమర్చబడినది
- 1 లీటరు పెట్రోలు 44 కిలోమీటర్లు వచ్చును.
- 4 స్పీడు గేరుబాక్సు మరియు డిపెండబుల్ బ్రేకుసిస్టమ్ వలన అన్నిరోడ్లపైన వేగము అదుపులో వుండును.
- బండిని నడుపువారు, కూర్చున్నవారు సునాయాసముగా, ఉల్లాసముగా వుండుటకు సీటింగ్ వసతి ఏర్పాటుచేయబడినది.

మిగత వివరములకు దయచేసి ఈ క్రింది అడ్రసువారిని సంప్రదించండి.

M\s. బాలాజీ ఏజెన్సీస్
అండ్
ఇండస్ట్రీస్
15-529, R. R. స్ట్రీట్ - నెల్లూరు-1
ఫోన్ : 1049

# మెకంజీ కైఫియతులో ప్రతాపరుద్రుని కవితాపోషణ

శ్రీ ఎస్. ఎస్. కృష్ణమూర్తి

ప్రతాపరుద్రీయ అలంకారశాస్త్రాన్ని అంకితం చేసిన సందర్భాన్ని గూర్చి మెకంజీ కైఫియత్తు 48 సంపుటిలోని ఈ క్రింది వర్ణన ఉంది—

"అటు తరువాత అయిదు దివసములకు ఢిల్లీ సుల్తానువల్ల మహాయుద్ధము చేసి ఈ ప్రతాపరుద్రుని సపరివార సమేతముగా తీసుకపోతుండగా పూర్వమునందు యీయన యొక్క సద్గుణములు యావత్తున్నూ ఆశ్చర్యకరముగా వి... నాథ అనే మహా విద్వాంసుడు ప్రతాపరుద్రీయము అనే గ్రంథము చెప్పి యీయనకు కృతి ఇవ్వవలెనని వస్తూ వుండగా, యీ రాజా యీయన దోవలో తారసించేవరకు అయినకు నమస్కరించి పోయా బ్రాహ్మణుడా యెక్కడనుండి వస్తున్నావు యెక్కడికి పోతావు అని అడిగేటందుకు, అయినకు అయిన ప్రతాపరుద్రుడు అన్నది తెలియలేదు గనుక, అప్పుడు అయిన తెంవు యిచ్చినమాట యేమంటే, నేను కాకతీయమునందుండే బ్రాహ్మణ్ణి. ప్రతాపరుద్రులనే మహారాజా

—తరువాయి 6 వ పేజీలో




మీ పిల్లలకు అవసరం
పుష్టికరమైన ఆహారం
మీ పైరుకు అవసరం
విజయ్

పిల్లలలాగానే మీ పైర్లుకూడా ఆరోగ్యంగా పెరగాలంటే సరియైన పోషణ అవసరం. అందుకే నత్రజని, భాస్వరం, పొటాష్‌లను తగిన మోతాదులో పంటలకు వేయాలి. మీ పంటల నుండి అధికదిగుబడి పొందటానికి విజయ్ కాంప్లెక్స్, విజయ్ యూరియాలను ఎన్నుకోండి.

నెల్లూరు జిల్లాలో పండించే వరిపంటకు నత్రజని, భాస్వరం, పొటాష్‌లు సరియైన పాళ్ళలో వున్న విజయ్ 17-17-17 వాడి ఎక్కువ లాభాలు పొందండి.

నాణ్యమైన, నమ్మకమైన విజయ్ ఎరువులు ఆసియాలో పెద్దదిఅధునాతనమైన వాటిలో ఒకటైన మద్రాస్ ఫర్టిలైజర్స్‌వారి కర్మాగారంలో తయారవుతున్నాయి. విజయ్ ఎరువుల గురించి పూర్తివివరాలకు ఈ క్రిందివారిని సంప్రదించండి:

ఏరియా మేనేజర్
మద్రాస్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్
44, కాంతి నగర్ కాలనీ, హైదరాబాదు-500 028

VIJAY
MADRAS FERTILIZERS







# టొమేటో— తెగుళ్ళ నివారణ

టొమేటో మొక్కలపై దాడిచేసే కీటకాలలో తెల్లఈగ టొమేటో పంటకు విపరీతమైన నష్టాన్ని కలగచేస్తుంది. ఆకుముడత తెగులు దీనిద్వారానే సంక్రమిస్తుంది. తెల్లఈగ దాడిద్వారా టొమేటో పంటకు 38 నుండి 93 శాతం వరకు నష్టం కలుగుతుందని పంజాబ్‌లో జరిపిన పరిశీలనద్వారా తేలింది.

### తెగులు లక్షణాలు

ఈ తెగులు సోకినట్టు మొదటగుర్తు ఆకులకు ఆహారం కొరవడ్డే నాళికలు కుంచించి పోవడం. ఆతరువాత ఆకులు క్రిందివైపునకుగాని, పైవైపునకుగాని ముడుచుకపోతాయి. ఆకుల పరిమాణం

ఐ. సి. ఎ. ఆర్.

తగ్గిపోతుంది. కొన్ని ఆకులపై ముడతలు కనిపిస్తాయి మొక్క పెరుగుదల నిలిచిపోతుంది. లేత ఆకుల చివరిభాగం పసుపు పచ్చగా మారుతుంది. క్రమంగా ఈ పసుపురంగు ఆకులంతా వ్యాపిస్తుంది. ఈనెలుమాత్రం ముదురు ఆకుపచ్చ రంగులో వుంటాయి. ఈ ఆకులచివరిభాగాలు క్రిందివైపునకు ముడుచుకొనిపోతాయి ఈ తెగులు ముదిరినకొద్దీ టొమేటో మొక్క ఒకచిన్న పొదవలె తయారవుతుంది. ఇటువంటి మొక్కలు పూతపూయవు. ఒకవేళ కొద్దిపువ్వులు పూచినా, అవి అతిచిన్న సంకరపిందెలను పెడతాయి.

ఆగస్టులో తెల్లఈగ దాడి ప్రారంభించిన 15 రోజులకు టొమేటొమొక్క తెగులు లక్షణాలు కనిపిస్తాయి. డిసెంబరు జనవరి నెలల్లో శీతల వాతావరణంలో ఈ లక్షణాలు కనిపించుటకు సుమారు 45 రోజులు పట్టుతుంది.

### తెగులును అరికట్టుట

విత్తనాలను చల్లిన నారుమళ్లను తెల్లఈగ దాడినుండి కాపాడాలి. ప్రతి 10 రోజులకు ఒకసర్యాయం 0.025 శాతం డైమిథాయేట్ ద్రావణాన్ని చల్లుటవల్ల తెల్లఈగల దాడినుండి మడిని రక్షించవచ్చు. అతి సన్నని తీగగల వల్లినమళ్ళలోని నారమొక్కలనుకూడా తెల్లఈగ దాడినుండి కాపాడవచ్చు.

### రసాయనిక పదార్థాలద్వారా పంటరక్షణ

వారానికొకసర్యాయం 2 శాతం ఖనిజతైలం ఇ-9267ను చల్లుటవల్లటొమేటో మొక్కలకు తెల్లఈగదాడినుండి కాపాడవచ్చును. వాతావరణంలో ఉష్ణం 900 ఫారెన్ హీట్ వున్నప్పుడు మొక్కలపై ఖనిజతైలాలన్ని చల్లరాదు. టొమేటోనారును నాటినతరువాత పదిరోజులకొకసర్యాయం డైమిథాయేట్ 1 కోనార్ 30 ఇ. సి. 0.025 శాతాన్ని చల్లుటవల్ల తెల్లఈగను అరికట్టి మంచిపంట దిగుబడి రాబట్టినట్టు తేలింది.

—తరువాయి 6 వ పేజీలో

## ఈవారంవిశేషాలు (3వపేజీకొరవ)

[illegible]

## జనవాణి

(3వపేజీ కొరవ)

[illegible]

—ఎస్. నాగేశ్వర్రావు




మంచితనంతో సంస్కారంతో సత్శీలంతో
అందరికీ స్నేహపాత్రుడు
మా ఔన్నత్యాన్ని అభ్యున్నతిని నిత్యం కాంక్షించిన
ఆత్మీయుడు

# శ్రీ పొణకా చంద్రశేఖరరెడ్డి

( అల్లూరు అబ్బయ్యరెడ్డి )

19-7-77 తేది మమ్మల్ని వీడిపోయారు

వారి

ఉత్తరక్రియలు

అల్లూరులో ఆగస్టు 5, 6, తేదులలో జరుగుతాయి.

తే 5-8-77 ది రాత్రి నిలుపు

తే 6-8-77 ది ఎత్తురేవు

—బంధుమిత్రులు.


Edited, Printed & Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore. (A. P.)